మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 4 ఏప్రిల్ 2025 | పేజీలు 8


## కలెక్టర్ కార్యాలయానికి బాంబు బెదిరింపు కలకలం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాల యంలో బాంబు బెదిరింపు సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వివరాల్లోకి వెళితే గురువారం నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో బాంబు ఉందని అధికారులకు సమాచారం రావడంతో అప్రమత్తమైన అధికారులు డాగ్ స్క్వాడ్ ద్వారా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో తనిఖీ నిర్వహించారు. వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయం కొచ్చిన ప్రజలను వెళ్లిపోవాల్సిందిగా. అధికారులు సూచించారు. చివరకుఎలాంటి బాంబు లేకపోవడం ద్వారా తమకు వచ్చిన సమాచారం అబద్ధమని అధికారులు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం కింద
# 50 వేల నుండి 4 లక్షల సహాయం

- దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 14
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** గురువారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని, ఈ పథకం కింద, మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఆన్‌లైన్ దరఖాస్తులను ఏప్రిల్ 14 లోగా సమర్పించాలని. స్వయం ఉపాధి పథకం కింద రేషన్‌కార్డుకు ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సహాయం అందించబడుతుంది. ఈ పథకం కింద, వ్యవసాయేతర రంగాల అభ్యర్థుల అర్హత వయస్సు 1 జూలై 2025 వరకు 21 నుండి 55 సంవత్సరాలు కలిగి ఉండాలని, వ్యవసాయయ అనుబంధాల రంగాలకు, 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి వార్షికాదాయం రూ.1.50 లక్షలకు మించరాదని, పట్టణ ప్రాంతాల వారి ఆదాయం రూ.2.00 లక్షలకు మించకూడదని సూచించారు. పథకం వివరాలను తెలియజేస్తూ, 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ ఉంటుందని, 90% సబ్సిడీ మరియు లక్ష రూపాయలకు 10% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. 80% సబ్సిడీ మరియు 20% బ్యాంకు రుణం 2 లక్షల రూపాయల వరకు, 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ 70% సబ్సిడీ మరియు 30% బ్యాంకు రుణం. ఈ పథకానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కాస్ట్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను హార్డ్ కాపీని ఎంపీడీఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఎం.పి.డి. ఓ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లో ప్రజా పాలన సేవ కేంద్రాల వద్ద అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయని, అప్లికేషన్లను నింపి ప్రజా సేవ కేంద్రాల వద్ద సబ్మిట్ చేయాలని. వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు మండల స్థాయి కమిటీ పరిశీలించిన తర్వాత జిల్లా స్థాయి కమిటీ అప్లికేషన్లను తదుపరి క్షుణంగా పరిశిలిస్తారని కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద అప్లై చేసుకున్న వారి బ్యాంకుల

మిగతా 2లో

# ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలి

- అత్యవసర చికిత్స విభాగం ఫిజియోథెరపీ,ఆస్పత్రి పరిసరాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల్ మేజర్ న్యూస్ :** జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పురుషుల, మహిళల వార్డులు, ఐసీయూ,పిల్లల విభాగం, రేడియాలజీ ల్యాబ్, అత్యవసర చికిత్స విభాగం,ఫిజియోథెరపీ కేంద్రం, ఆసుపత్రి పరిసరాలు తదితర విభాగాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యు.డి.ఐ.డి సదరం క్యాంప్ కోసం స్థలాన్ని పరిశీలించి, నిర్మాణ ఖర్చు,అంచనా వ్యయం, అవసరమైన పరికరాల వివరాలు

మిగతా 2లో

# లోకాయుక్తకు పూర్తి సమాచారం అందిస్తాం

- తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట రామసముద్రం చెరువుకు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శ్రీరంగాపురం మండల పరిధిలోని జానంపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకయుక్త కు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన జానంపేట గ్రామ రైతులు, పిటిషన్ దారులతో మాట్లాడి, పరిస్థితులను

మిగతా 2లో

# వరిధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వరి ధాన్యం (సన్న రకం) కొనుగోలుకు సంబంధించి క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అయితే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సన్నాలకు బదులు దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ -సంస్థ ఆధ్వర్యంలో రబీ 2024-25 కు గాను వరి ధాన్యం కొనుగోలు పై గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని సంబంధిత శాఖల అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని ఆమె సూచించారు. కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో, రూల్స్, గైడ్ లైన్స్ ను అందరూ అమలు చేయాలన్నారు. ఇది సీఎం జిల్లా అని, అధికారులంతా సమన్వయంతో పని చేసి కొనుగోళ్లలో నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లు దొడ్డు రకం వడ్లు వేర్వేరు కౌంటర్లలో కొనుగోలు చేసి, వేరు వేరు రిజిస్టర్‌లలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొన్ని కోట్ల నిధులను కేటాయించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తోందని, ఈ విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. వెంటనే జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ఫ్లెక్సీలు, తేమను కొలుచే యంత్రాలు, రిజిస్టర్లు, ముఖ్యంగా ట్యాబ్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎలా తీసుకురావాలో వ్యవసాయ శాఖ అధికారులు చూసుకుంటారని, కేంద్రంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా గైడ్ లైన్స్ ప్రకారం వడ్లను కొనుగోలు చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి చాలా సమస్యలు ఉంటాయని,కానీ వాటన్నింటినీ సమన్వయంతో పరిష్కరించుకుంటూ జిల్లా రైతాంగానికి

మిగతా 2లో

## 50 వేల నుండి 4 లక్షల సహాయం

(మొదటి పేజీ తరువాయి)

సిబిల్ స్కోరు వివరాలను పరిశీలించాలని, ఈ పథకానికి అర్హత ఉన్న వారి అకౌంట్లో వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించాలని బ్యాంకర్లకు తెలిపారు. ఆసక్తిగల యువతి, యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిరా, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 14 : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని, ఈ పథకం కింద, మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఆన్‌లైన్ దరఖాస్తులను ఏప్రిల్ 14 లోగా సమర్పించాలని. స్వయం ఉపాధి పథకం కింద రేషన్‌కార్డుకు ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సహాయం అందించబడుతుంది. ఈ పథకం కింద, వ్యవసాయేతర రంగాల అభ్యర్థుల అర్హత వయస్సు 1 జూలై 2025 వరకు 21 నుండి 55 సంవత్సరాలు కలిగి ఉండాలని, వ్యవసాయ అనుబంధాల రంగాలకు, 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి వార్షికాదాయం రూ.1.50 లక్షలకు మించరాదని, పట్టణ ప్రాంతాల వారి ఆదాయం రూ.2.00 లక్షలకు మించకూడదని సూచించారు. పథకం వివరాలను తెలియజేస్తూ, 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ ఉంటుందని, 90% సబ్సిడీ మరియు లక్ష రూపాయలకు 10% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. 80% సబ్సిడీ మరియు 20% బ్యాంకు రుణం 2 లక్షల రూపాయల వరకు, 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ 70% సబ్సిడీ మరియు 30% బ్యాంకు రుణం. ఈ పథకానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కాస్ట్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇచ్చిన వెబ్ పోర్టల్ %ాదీవీమీ% ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఉపయోగించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించిన తర్వాత, హార్డ్ కాపీని ఎంపీడీఓ కార్యాలయంలో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ప్రజా సేవ కేంద్రాల వద్ద అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయని, అప్లికేషన్లను నింపి ప్రజా సేవ కేంద్రాల వద్ద సబ్మిట్ చేయాలని. వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు మండల స్థాయి కమిటీ పరిశీలించిన తర్వాత జిల్లా స్థాయి కమిటీ అప్లికేషన్లను తదుపరి క్షుణంగా పరిశిలిస్తారని కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద అప్లై చేసుకున్న వారి బ్యాంకుల సిబిల్ స్కోరు వివరాలను పరిశీలిస్తామని, ఈ పథకానికి అర్హత ఉన్న వారి అకౌంట్ వివరాలు కూడా తీసుకుంటామని బ్యాంకర్లు తెలిపారు. ఆసక్తిగల యువతి, యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డి ఆర్ డి ఓ నరసింహులు, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిరా, లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్తకు పూర్తి సమాచారం అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుదారులు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం తో కలిసి సందర్శించి, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు అనంతరం రేషన్ దుకాణంలో ఉన్న స్టాక్ రిజిస్టర్, బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. బియ్యం తీసుకోవడానికి వచ్చిన స్థానికులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, సి సెక్షన్ సూపర్డెంట్ కిషన్, శ్రీరంగాపూర్ డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, గ్రామస్థులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

### - అంగన్వాడి కేంద్రాన్ని అకస్మకంగా తనిఖీ - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం పాతర్ చేడ్ గ్రామంలో బోలు బండ అనే కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్న అంబలి కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. బోలు బండ కుటుంబీకులు తమ తాతల జ్ఞాపకార్థం గత 16 సంవత్సరాలుగా ప్రతి ఏటా వేసవిలో గ్రామంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. ఏటా మాదిరిగానే గురువారం సైతం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ప్రారంభించి, నిర్వాహకులను అభినందించారు. అనంతరం అంగన్వాడి మూడవ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అకస్మకంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం 2 ఇరుకైన గదులలో కొనసాగుతుండడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం వీలైనంత తొందరగా విశాలమైన గదులు ఉన్న చోటికి కేంద్రాన్ని మార్చాలని ఎంపీడీవో శ్రీనివాసును అనంతరం మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బోలుబండ కుటుంబ సభ్యులు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

మనం మేలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం ట్రాన్స్ పోర్ట్ పరంగా సమస్యలు ఎదురైనట్లు తన దృష్టికి వచ్చిందని, ఈసారి అలాంటి సమస్యలు ఏమి లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలా కాకుండా కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడితే మనం ఫెయిల్ అయినట్లే అని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు తనిఖీ చేసినా నిబంధనల అమలు కనిపించాలన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు ఆమె సూచించారు. మన జిల్లా రైతులకే మనం మేలు చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో తమ పాన్ గల్ మండలంలోనే అత్యధికంగా వరి సాగు అవుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అనేక పథకాలు అమలు చేస్తుందని, 500 బొనస్ ను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో రెండు బ్యానర్లు ఏర్పాటు చేసి, సన్న దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తే తేమశాతం పరిశీలించిన తర్వాత నిర్వాహకులు గన్ని బ్యాగులను ఇస్తారని, అక్కడే తూకాలు చేయిస్తారని చెప్పారు. కేంద్రాలలో 500 బస్తాలు నిల్వ కాగానే లారీలను తెప్పించుకొని ఆ బస్తాలను లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. అవగాహన సదస్సులో అర్థం కాని విషయాలు ఏమైనా ఉంటే మళ్లీ శాఖ పరంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, ఆర్టీవో మేఘా గాంధీ, డిఆర్డిఓ మొగులప్ప తమ తమ శాఖలకు సంబంధించిన విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్ నాయక్, డి సి ఓ శంకరా చారి, డిఎమ్ఓ బాలామణి, స్థానిక మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామర గిద్ద విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, ఐకెపి అధికారులు, ఏవోలు,ఏఈఓ లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)





తెలుసుకున్నారు. లేఅవుట్ మ్యాప్, అప్లికేషన్ వివరాలను సమీక్షించి,21 వైకల్యాల ప్రామాణిక పరికరాల జాబితా,సివిల్ మౌలిక సదుపాయాల వివరాలతో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రేడియాలజీ ల్యాబ్‌లోని సీటీ స్కాన్, ఎక్స్-రే, మ్యామోగ్రఫీ, ఈసీజీ, 2డి ఎకో, ఫిజియోథెరపీ తదితర విభాగాలను పరిశీలించి, మెషీన్ల పని తీరు, అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సీటీ స్కాన్ యంత్రాన్ని తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన సాంకేతిక, మౌలిక వనరులు సమకూర్చాలని,నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ద్వారా మ్యామోగ్రఫీ వంటి సేవలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.డాక్టర్ల హాజరు ఖచ్చితంగా సమయానికి ఉండాలని,ప్రతి నెలా డాక్టర్ల హాజరు వివరాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. క్యాసువాలిటీ వార్డులోని అవుట్ పేషెంట్, రిఫరల్ రిజిస్టర్లు పరిశీలించి, రోగులకు ఆసుపత్రిలోనే అన్ని సేవలు అందేలా, ఇతరత్రా ప్రాంతాలకు రిఫరల్స్ తగ్గించేలా చూడాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో రోగులు,తమ కుటుంబ సభ్యులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేసి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డి.యం.హెచ్.ఓ సిద్దప్ప ,హాస్పిటల్ సూపరింటెండెంట్ ఇందిర, టీ.ఎస్.యం.ఐ.డి.సి ఈ.ఈ జైపాల్ రెడ్డి,ఏడీఏ రమేశ్ బాబు,వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** యాసంగి 2024-25 సీజన్ కు సంబంధించి వనపర్తి,పెద్దమందడి ఘనపూర్ మరియు పాన్గల్ మండలాల వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు 03.04.25 నాడు నాగవరం రైతువేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కొనుగోళ్ల సమయంలో పాటించవలసిన నియమాల గురించి జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ వివరించారు. అందులో భాగంగా 1.తేమ-14-17% 2.చెత్త మరియు తాలు-1 % 3.మట్టి పెద్దలు - 1% 4.చెడిపోయిన మరియు రంగు మారిన గింజలు5% 5.పూర్తిగా తయారు కాని గింజలు-3% లోపు ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథం మాట్లాడుతూ సన్న రకాలకు దొడ్డు రకాలకు విడిగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న రకాలకు మద్దతు ధరతో పాటుగా బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరిపడినన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకొని అకాల వర్షాల నుండి ధాన్యాన్ని తడిసిపోకుండా చూసుకోవాలని తెలిపారు. సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ జగన్, వ్యవసాయ సంచాలకులు మహిత,చంద్రశేఖర్, వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు/ఐకెపి, పిఏసిఎస్ / మెప్మా వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

## యాసంగి వరి కొనుగోలు పై అవగాహన సదస్సు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాసంగి వరి కొనుగోలు పై అవగాహ న సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ హాజరై మాట్లాడుతూ వరి కొనుగోలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సన్న రకం వడ్లు గుర్తించేందుకు మైక్రో డయల్ మీటర్ పైన వరిలో నాణ్యత ప్రమాణాలపైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గోపాలపేట వ్యవసాయ అధికారి కరుణ శ్రీ తో పాటు ఏదుల రేవల్లి మండలాల వ్యవసాయ అధికారులు ఏఈవోలు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లిలో సన్న బియ్యం పంపిణీ



**వంగూరు మేజర్న్యూస్:** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం రేవంత్ రెడ్డి పేదలందరికీ సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టడం హర్షదాయకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యతరగతి నిరుపేదల కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మాచారి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** బీబీనగర్ గ్రామపం చాయతీకి చెందిన పాత్లావత్ చప్లి(55) అనారోగ్యంతో మరణిం చారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000రూ,ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.



# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

## - వేల మంది కార్యకర్తలతో వెళ్లి ముట్టడి చేస్తాం : బీజేవైయం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా శాఖ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అటవీ భూములను సీఎం రేవంత్ రెడ్డి గారు డెవలప్మెంట్ పేరిట 1500 ఎకరాల హెచ్ !యు అడవి భూములలో 400 ఎకరాలను వేలంపాట వేసి అమ్మి వేసే ప్రక్రియలో భాగంగా అర్ధరాత్రి అపరాత్రిని చూడకుండా వందల సంఖ్యలో జెసిబి లు బుల్డోజర్లతో చెట్లను తొలగించే చర్య చేపట్టడం ప్రకృతి విరుద్ధం అటవీ సంపదను పశుపక్షాదుల జీవ ప్రాణులను నాశనం చేసే చర్య చేపట్టడం పూర్తిగా ప్రకృతికి విరుద్ధం కాబట్టి దీని పూర్తిగా బీజేవైఎం ఖండించడం జరిగింది. రాష్ట్ర బీజేవైఎం కూడా వేల మంది కార్యకర్తలతో వెళ్లి ముట్టడి చేయడం జరిగింది. వెళ్లినటువంటి కార్యకర్తలను లాఠీ చారి చేయించి అరెస్టు చేయడం జరిగింది. దీనికి నిరసనగా జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కమలాపూర్, బి మోహన్ గారు పట్టణ అధ్యక్షులు పోశల్ వినోద్ పట్టణ బీజేవైఎం అధ్యక్షులు మణిశంకర్ మాట్లాడుతూ అత్యంత కాలుష్యం జరుగుతున్న హైదరాబాద్లో కెవిఎస్ పార్కు మరియు హెచ్ సి యు భూములలో పెరుగుతున్న అటవీ సంపద కొన్ని ప్రాణులు పక్షులు ప్రకృతిని సంరక్షిస్తున్నాయని అభివృద్ధి పేరుతో 400 ఎకరాలు లాక్కొని హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య భరిత నగరంగా మారుస్తున్నారని గతంలో ఉర్దూ యూనివర్సిటీ కోసం భూములు అవసరమైతే తమిళనాడు సంబంధించి నటువంటి కేంద్ర మంత్రి ప్రకృతి సౌధాన్ని నష్టపరిచే వాళ్ళమవుతామని ఇట్టి చర్యను 1990 ప్రాంతంలో విరమించుకుంటే ఇప్పుడేమో అభివృద్ధి పేరుతో అర్ధరాత్రి వన్నె ప్రాణులకు పక్షులకు నెమళ్లకు ఆవాసమైన అర్ధరాత్రి కూలుస్తుంటే చిన్నపిల్లలు అరిచినట్లు నెమలిలో పక్షులు అరుస్తుంటే కడుపు తరుక్కుపోతుంది గతంలో ప్రకృతి ప్రపోపిస్తే అదే ప్రకృతి మనల్ని నాశనం చేస్తుంది అంటూ శ్రీరంగనీతులు పలికిన రేవంత్ రెడ్డి గారు మరి హెచ్ యు అటివి భూముల్ని ఆక్రమించి అటవీని తొలగిస్తే ప్రకృతి ప్రపోపించదా ఆ ప్రకృతి నాశనం చేయదా కనుక ఇట్టి చర్యను వెంటనే ఆపకపోతే భారతీయ జనతా పార్టీ మరియు భారతీయ యూమోర్చ ఏబీవీపీ విద్యార్థులతో కలిసి మీ ప్రభుత్వాన్ని ఎక్కడ అక్కడే నిలదీసి హెచ్ సి యూ భూములను కాపాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైన తెలిపిన వారితోపాటు బీజేవైఎం నాయకులు పళ్ళ రఘు , మణి, చేతన్, మని మోడీ, శశాంక్, అజయ్, శివచందర్లు పాల్గొన్నారు.

## పశుసంపద పెంచడమే ప్రభుత్వ లక్ష్యం - ఏఎంసీ చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం మండల బాలాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎంతగానో కృషి చేస్తుందని,ప్రభుత్వం పశుసంపదను గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకల భావిస్తుందని,తెలంగాణలో పాడి,పంటలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులను,ఆర్థికంగా ధనికులను చేసే విధంగా, దూర దృష్టి లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని,అందులో భాగంగానే,పశుసంవర్ధక ,పాడి పరిశ్రమ సంఘాలను, మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలను,గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తూ, తెలంగాణలో పశుసంపదను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ ఉచిత పశువైద్య శిబిరానికి కొల్లూరు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పాడి రైతులు అనారోగ్యానికి గురైన పశువులను తీసుకురావడం జరిగింది.మండల పశువైద్యాధికారి డాక్టర్ దివ్యభారతి,పశువైద్య సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి,తగిన మందులను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మార్కెట్ సెక్రెటరీ రమేష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్,పురుషోత్తం రెడ్డి,శివకుమార్,పద్మమ్మ,కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా మైనుద్దీన్,కృష్ణయ్య,నరసింహ,రవి,కొల్లూరు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 7తేదీ నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలను తెరవాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈ నెల 7వ తేది నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలను తెరవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐ.కె.పి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లు, ఏ .పి.ఎం.లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు 2024-25 సన్నాహక, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాసంగి లో వరి పంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /-రూపాయలు ప్రభుత్వం బోనస్ ప్రకటించడం జరిగిందని. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను ప్రభుత్వ ఆదేశాల అనుసరించి ఐ.కె.పి. ద్వారా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల ఏప్రిల్ 7వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది అందుబాటులో వుండాలని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, సంబంధిత శాఖల సిబ్బంది ఎల్లప్పుడూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వద్ద సిద్ధంగా ఉండాలని, కొనుగోలు కేంద్రంలో సన్న రకం ధాన్యం నింపే గోనె సంచులను ఎర్ర ధారంతో, దొడ్డు రకం ధాన్యం నింపు సంచులను ఆకు పచ్చ దారంతో కుట్టాలని అన్నారు. రైతుల చేతికి గోనే సంచులను నేరుగా అందచేయవద్దని అన్నారు. ఐకెపి వాళ్లు అంటే మంచిగా పని చేస్తారని ప్రభుత్వానికి ఒక నమ్మకం ఉందని, దాన్ని నిలబెట్టేలా పని చేయాలని, ఐకెపి మహిళల తో మరిన్ని ఎక్కువ సెంటర్లను ఓపెన్ చేసేలా మీరు పనిచేయాలని, వడ్లు కొనుగోలు సమయంలో రైతుల నుండి వచ్చే వడ్ల తేమ శాతాన్ని పరిశీలించాలని, గత సీజన్ బోనస్ లు అందరికీ వచ్చాయని, ఎవరికి పెండింగ్ లేదని, గోన సంచులను మంచిగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలని, చిరిగిన వాటిని తీసుకోకుండా జాగ్రత్త వహించాలని తిరిగి ఇచ్చే సమయంలో తీసుకున్నప్పుడు ఎలా ఉందో అలానే రిటర్న్ చేయాలని, అప్పుడే మీ కమిషన్ మీకు కరెక్ట్ గా వస్తుందని కలెక్టర్ ఐకెపి మహిళలకు సూచించారు. ఏప్రిల్ ఏడో తేదీ సోమవారం నుండి కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, డీఎస్ఓ వెంకటేష్, డిఆర్డిఓ నర్సింహులు, అడిషనల్ డిఆర్డిఓ జోజప్ప, సంబంధిత శాఖల అధికారులు, ఐకెపి మహిళలు సిబ్బంది హాజరయ్యారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



**అమరచింత, మేజర్ న్యూస్:** చత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతిని అమరచింత మున్సిపాలిటీలోని శివాజీ నగర్ లో గురువారం చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవర్ల సురేష్, డి.సి. దామోదర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరచింత పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క విగ్రహం ఏర్పాటు చేయుటకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ వివిధ కమిటీ నాయకులు పోతు రాము, రేవల్లి నాగేష్, సలహాదారులు హర్ష శ్రీనివాసులు, కమిటీ ఇన్చార్జి వినోద్ కుమార్, నాయకులు రిక్షా రవి, రేవుల మురళి, ఒగ్గు రవి, లోకేష్, నిఖిల్, నవదీప్, భరత్, మణికంఠ, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 ఏప్రిల్ 2025

## యుపిఎల్ క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం



**నాగర్ కర్నూల్ (ఉప్పునుంతల)' మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉగాది' రంజాన్' శ్రీరామనవమి పండుగలు సందర్భంగా 20 రోజులుగా మండల కేంద్రంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు పోటీలు నిర్వహించడం జరిగింది ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఆల్ఫా కె ఎఫ్ మరియు రాకేష్ రైడర్ జట్లు తలపడినాయి ఆల్ఫా కేఫ్ మొదటి బహుమతి 50000కైవసం చేసుకున్నది బహుమతి దాత కట్టానంత రెడ్డి మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బహుమతి అందజేశాడు రెండో స్థానంలో నిలిచిన రాకేష్ రైడర్ కు బహుమతి దాత కొత్త చిన్న జంగి రెడ్డి బహుమతి35000 ప్రధానం చేశాడు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి డిసిసి జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి వెల్టూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకాయల శ్రీనివాసులు యువజన కాంగ్రెస్ నాయకులు వెల్టూరు రేణయ్య మండల యూత్ అధ్యక్షులు మేడముని భాస్కర్ క్రికెట్ ఆర్గనైజేషన్ అంతటి శేఖర్ గౌడ్ మరి క్రికెట్ అభిమానులు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కలెక్టర్ గా అరుణ, డీఈఓగా అభిషేక్, ఎంఈఓ గా రవికుమార్, ప్రిన్సిపల్ గా నితిన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గా దత్తు పాత్రల పోషించారు. మరో 18 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. చక్కటి భోజనం చేసిన చిన్నారి ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు సుజాత, నమ్రత, సౌజన్య, ఉషారాణి, అమల, విజయ, షమీనా, తిరుపతి, ఉదయ్ పాల్గొన్నారు.

## ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసిన సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది అని మండల సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని షాప్ నంబరు 1 సురేష్ బాబు చౌక ధర దుకాణంలో తహసిల్దార్ షాహిద బేగం, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి వారి చేతుల మీదుగా సన్న రకం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం, కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో, తిరిగి మిల్లులోకి చేరి రిసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్, ఆర్ ఐ మద్దిలేటి, మాజీ సర్పంచ్ యాకోబు, మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, మాజీ ఎంపిటిసిలు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మన్న, మాజీ మార్కెట్ డైరెక్టర్ సవరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, ప్రభాకర్, నారాయణ, తిమ్మరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గురువారం దిద్ద బండ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా నూతన ఆలయంలో భక్తులు ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో వేద పండితులచే కలశ పూజలు హోమాలు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవంలో పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు బొజ్జ కృష్ణారెడ్డి ఆలయ చైర్మన్ ముత్యాల విష్ణువర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ గున్న శ్రీనివాసరెడ్డి డి సి సి ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 5 నుండి శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు(జాతర)





**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడునని కార్యనిర్వాహకులు తెలిపారు సంస్థానా దిశల కాలంలో రాణి రంగనాయకమ్మ శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని నిర్మించారు పూర్వము అంతకు ముందుకు కేవలం ఆంజనేయ స్వామి దేవాలయం మాత్రమే ఉండేదని ఆ ప్రాంతాన్ని బండపల్లి ఆంజనేయస్వామిగా ఉండేదని అయితే బండపల్లి ఆంజనేయస్వామిరాణీ రంగనాయకమ్మ కు స్వప్నంలో వచ్చి నా సమీపంలో సీతారామ లక్ష్మణలను దేవాలయాన్ని నిర్మించాలని చెప్పడంతో ఆమె ఈ ఆలయాన్ని నిర్మించారని చరిత్ర చెబుతుంది అప్పటినుండి సీతారాముల బ్రహ్మోత్సవాలు నిర్వహించబడుతున్నాయి 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి అంకురార్పణం ధ్వజారోహణం రాత్రికి దేవత ఆహ్వానం బేరి పూజ జరుగును 6వ తేదీన ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిత్య నైమితికము హోమము బలిహరణం ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవముగా జరుగును సాయంత్రం నుండి రాత్రి 8 గంటల వరకు నిత్య నైమితికము హోమము బలిహరణం జరుగును 8 వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిత్య నైమితికము రాత్రికి అత్యంత వైభవంగా రథోత్సవం నిర్వహించబడిందని 9వ తేదీన ఉదయం 12 గంటల నుంచి 12 వరకు నిత్య నైమితికము రాత్రికి పూర్ణాహుతి హోమము దేవత విసర్జన జరుగునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వాహకులు తెలిపారు.

# జిల్లా ప్రెస్ క్లబ్‌కు టీవీ, కుర్చీల అందజేత...

### - పేటలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకి ప్లాట్లు.. - భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులు ఎలాంటి ఆదాయం లేకుండా నిస్వార్థంగా పని చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధితో పాటు, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్లాట్లు ఇచ్చే విధంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తున్నామని తెలిపారు. దీనితోపాటు నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఎప్పటికి ఎప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో చదువుకు దూరమైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం, పేదల వైద్యానికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల్లో నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం రోజు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ఈడి టీవీ, కుర్చీలు ఫ్యానును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, తిప్పన్న, శివరాజ్, నరసింహనాయుడు, వై.సంతోష్, హనుమంత, అశోక్, నందకుమార్, చామకూర నగేష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

### - రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి అరవిందకుమార్ యాదవ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లాలో యువజన కాంగ్రెస్ విభాగాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జ్ అరవింద్ కుమార్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ దేశవ్యాప్తంగా జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నదని, దీనిని యువజన కాంగ్రెస్ ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఏఐసీసీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి విజయవంతం చేయాలని కోరారు. హెచ్ సీ యు విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఆవేజ్ ఆహ్మద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శివంత్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి , మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసుయాదవ్, ఆయా అసెంబ్లీ అధ్యక్షులు సల్మాన్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మికాంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, సలావుద్దీన్, ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ సమావేశం పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్యక్షులు మహమ్మద్ అనేజ్ ఆహ్మద్ అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ అరవింద్ కుమార్ యాదవ్ జైబాపు, జైభీమ్. జైసంవిధాన్ కార్యక్రమంపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిది జహీర్ అఖ్తర్ తోపాటు జిల్లాలోని అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఆధ్యక్షులు, మండలాల ఆధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## నీట్ ,ఎంసెట్ పేరుమీద నడుస్తున జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి-ఎస్ఎఫ్ఐ డిమాండ్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో కొన్ని ప్రవేట్ జూనియర్ కళాశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున కళాశాలలపై చర్య తీసుకోవాలని గురువారం ఓ పత్రికా ప్రకటనలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు . ప్రభుత్వం జూన్ 1 వరకు కళాశాలలు ప్రారంభించొద్దు అన్న ప్రభుత్వానికి విరుద్ధంగా నడుపుతున్నరూ డి ఐ ఈ ఓ స్పందించి కళాశాలపై చర్యలు చేసుకోవాలని అన్నారు.లేనిచో భౌతికంగా దాడులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ,ఉపాధ్యక్షుడు నందు ,నాయకులు సాయి ,ప్రవీణ్ పాల్గొన్నారు.

## పూలే విగ్రహావిష్కరణకు నీలం మధు ముదిరాజ్‌కు ఆహ్వానం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఈనెల 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో భాగంగా పూలే విగ్రహా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని నీలం మధు ముదిరాజ్ను బీసీ సంఘం నాయకులు ఆహ్వానించినట్లు తెలిపారు. గురువారం పటాన్ చెరువులో నీలం మధు ముదిరాజ్ను ఆయన స్వగృహాంలో కలిసి పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానిం చినట్లు దళిత బహుజన సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహా అవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకరావడానికి జీవితాన్ని దారబోసిన మహనీయుడి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇవ్వడంతో ఆయనకు మండల బీసీ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. అహ్వానించిన వారిలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, శాలివాహన సంఘం జిల్లా నాయకుడు ఊర్కొండ రఘుబాబు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజీ, బీసీ సంఘం సభ్యులు శ్రీనివాసులు, శంకర్ గౌడ్, గంగమోని శివ, సిద్ధుల శివ ఉన్నారు.

## కుటుంబ సర్వే గౌరవ వేతనం ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలి-తపస్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే గౌరవ వేతనాన్ని ఉపాధ్యాయుల ఖాతాలలో జమ చేయాలని గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ కు వినతి పత్రం ఇచ్చారు.కలెక్టర్ మాట్లాడుతు ,త్వరలోనే జమవుతాయని చెపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొల్లం సునీల్ కుమార్ బాబు నాయుడు ,రాష్ట్ర బాధ్యులు కర్ణాకర్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

## - రూ.9,90,934 లు హుండీ ఆదాయం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం కు అమావాస్య పున్నమి కి జిల్లా నలుమూలల నుంచే కాకుండా పట్టణ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా స్వామి వారి హుండీలో వేసిన నగదును గురువారం లెక్కించారు.ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, సమక్షంలో హుండీ లో వేసిన నగదును లెక్కించగా రూ. 9,90,934,లు హుండీ ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు. .ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, భారతమ్మ, చిన్న వడ్డేమాన్ నాగరాజ్ కమలాకర్ ,శ్రీధర్ రెడ్డి, ఉంద్యాల శేఖర్, చక్రవర్ధన్ రెడ్డి, రాములు భక్తులు వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు నంబి వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్ వీరితోపాటు మహిళా సేవకులు పాల్గొన్నారు.

# గిరిపుత్రుల పూజలందుకునే కోదండ రాముడు

## - నేటి నుంచి కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు









**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశస్థి గల శ్రీ కోదండ రామస్వామి ఆలయం పురాతనమైనది. గిరిజన ప్రాంతంలో కొలువైన శ్రీ కోదండ రామచంద్రుడు ఎంతో మహిమాన్వితుడు. భక్తుల పాలిట కొంగు బంగారమైనటువంటి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో నిజాం ప్రభుత్వ కాలం నుండి గిరిజనులు ఇతరులు కలిసి ప్రతి సంవత్సరం శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ సప్తమి మొదలుకొని చైత్ర బహుళ ద్వాదశి వరకు బ్రహ్మోత్సవాలు జరుపుతారు.

**ఆలయ చరిత్ర:** లింగాల మండల కేంద్రంలో కోదండ రామస్వామి దేవాలయం అతి పురాతనమైన దేవాలయాలలో ఒకటి. ఇక్కడ ప్రతి సంవత్సరం 11 రోజులు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజనులు జరుపుకునే జాతర ఇది. శ్రీ కోదండరామ స్వామి దేవాలయాన్ని క్రీ.శ 11వశతాబ్దంలో నిర్మించారని చరిత్రకారుల అభిప్రాయం. ఇక్కడ నైజాం ప్రభుత్వ కాలం నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి. 1168 లో ఈప్రాంతాన్ని తాండ్రా అనే సామంతుడు పాలించాడు. ఇతను వర్తమానపూర చోళులకు సగోత్రుడైన సామంతుడు. ఇతను ఈ ప్రాంతంలో ఎన్నో దేవాలయాలను కట్టించాడని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. లింగాలలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి వెనక నుండి చూసినప్పుడు గర్భగుడి శిఖరం పిరమిడ్ ఆకారంలో కనిపిస్తుంది. దీనిలో అర్థ మండపం, కళ్యాణ మండపం, సభామండపం, ధ్వజస్తంభం, బలిపీఠం, ప్రకారానికి ముఖ మండపాలు ఉన్నాయి.గర్భగుడి మండపానికి ద్వార పాలకులు, అర్థమండపానికి జయ, విజయులుఉన్నారు. ద్వార పాలకులలో ఎడమవైపు ప్రతిమకు కుచ బంధం ఉంది. 14శతాబ్దంలో చింతకుంట ప్రభువులు దేవాలయం ఉత్సవమూర్తులను చేయించారు. వీటిని ఎవరో అపారించారు. దాంతో గ్రామ ప్రజల ప్రజలందరూ చందాలు వేసుకొని కొత్తవి చేయించారు. నిజాం ప్రభుత్వ కాలంలో క్రీ.శ 1880తర్వాత ఈ దేవాలయం ఎంతో అభివృద్ధి చెందింది. అప్పటి ఇన్స్పెక్టర్ జనరల్ హంకిస్ దొర లింగాల సెటిల్మెంట్ గ్రామంగా చేసి నిజాం రాజ్యంలో ఉన్న వివిధ జిల్లాలలో ఉన్న కరుడుగట్టిన గజదొంగలను ఇక్కడికి పట్టుకొని వచ్చి వారిలో మార్పు తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేశారు. వీరు ఇక్కడనే కుటుంబాలను ఏర్పాటు చేసుకునే విధంగా ఆయన ప్రత్యేకంగా కృషి చేశారు. ప్రతి శనివారం ఈ దేవాలయంలో తప్పనిసరిగా పూజలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. స్వయంగా పోలీస్ అధికారులు దగ్గర ఉండి పూజలు నిర్వహించేవారు. హంకిస్ దొర మహమ్మదీయుడైనప్పటికీ మత సామరస్యానికి ప్రతీకగా వీరు హిందూ మత ఆచారాల ప్రకారం దేవాలయంలో పూజలు నిర్వహించే వారని కొంతమంది వృద్ధులు తెలిపారు. నిత్య పూజల కోసం ప్రత్యేకంగా పూజారులను రప్పించి వారికి బాధ్యతను అప్పగించడం జరిగింది. నిత్యార్చన, బ్రహ్మోత్సవం, వాహన సేవలు, రథోత్సవం తదితర సేవలను ఇనిస్పెక్టర్ జనరల్ దగ్గర ఉండి చేయించేవారు. మహమ్మదీయుడైన ఈ దేవాలయంలో ఉత్సవాల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి తన లౌకికతత్వాన్ని చాటినట్లు ప్రజలు ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారు. పూర్వం రథోత్సవం సందర్భంగా దాని ముందు పోలీసుల తుపాకులను పేల్చి సైనిక వందనం చేసిన తర్వాతనే తీరు కదిలేదని చెబుతుంటారు. దేవాలయంలోని మూల విగ్రహాలు నల్ల రాతివి. సీతారామ లక్ష్మణుల ప్రతిమలు వేరువేరుగా ప్రభలతో పాటు మలచబడిన మిక్కిలి సుందరంగా ఉన్నాయి. కానీ కాలక్రమేనా సీతా ప్రతిమ ఎలాగో నడుము వద్ద కొంత పగిలింది. ఇది గ్రహించిన గ్రామస్తులు కొత్తవి చేయించారు. ఈ దేవాలయం ఆవరణలో కళ్యాణమండపాన్ని దాతలు నిర్మించారు. చైత్ర శుద్ధ నవమి రోజు సీతారాముల కళ్యాణం ఘనంగా జరుగుతుంది. ఈ కళ్యాణం చూడడానికి ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారు. గత కొన్ని సంవత్సరాల నుండి దాతల సహకారంతో దేవాలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఇంకా ఈ దేవాలయం ఎంతో అభివృద్ధి జరగాల్సి ఉందని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారం గ్రామస్తులందరి భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి ఆలయ విశిష్టతను భవిష్యత్తు తరాలకు అందించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు:** నేటి సాయంత్రం పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, ఋుత్వ గర్ణము, రక్షాబంధనం, రాత్రికి అంకురార్పణం, మంగళా శాసనములు, 5న అగ్ని ప్రతిష్ట, మధ్యహ్నం ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజ దేవతాహ్వానము,రాత్రికి బలిహరణం, ఎదురుకోళ్ళ సేవ(గరుడ వాహన సేవ), 6 న ఉదయం బలిహరణం, 11:30 గంటలకు సీతారాముల కళ్యాణం, రాత్రికి వేద పారాయనం, 7 న హెూమం, బలిహరణం, రాత్రికి హనుమంత వాహన సేవ. 8,9 తేదీలలో హెూమం, బలిహరణం, వేద పారాయణం,10న బలిహరణం, రాత్రికి చిన్న తీరు (పుష్పరథం). 11న హెూమం, బలిహరణం రాత్రికి రథ ప్రతిష్ఠ, విమాన రథోత్సవము (పెద్దలేరు), 12న రాత్రికి భజన, సాంస్కృతిక కార్యక్రమాలు, సలేశ్వర క్షేత్రంలో పుణ్య స్నానాలు. 13న పూర్ణాహుతి, చక్రతీర్థం సాయంత్రం పుష్పయాగం, సప్తవర్ణాలు, ఏకాంత సేవ 25 న రాత్రికి పొన్న సేవ తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## ప్రజా పాలనలో పేదలందరికీ పౌష్టికాహారం - ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేపట్టి పౌష్టికాహారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని 31వ రేషన్ షాపులో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కలిసి గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంను ఎమ్మెల్యే ప్రారంభించి లబ్దిదారులకు బియ్యం అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం అందజేసి దొడ్డు బియ్యం తినలేక చాలా మంది నిరుపేదలు వస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అం తేకాకుండా ఎక్కువ మొత్తంలో దొడ్డు బియ్యం బ్లాక్ మార్కెట్ తరలి అవినీతి మయంగా మారిందన్నారు. పేదలకు నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేపడితే పౌష్టికాహారం అందించడంతో పాటు బియ్యం అక్రమాలను అరికట్టవచ్చని సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకం ప్రారంభించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన లబ్దిదారులకు అందిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే మంగనూర్లోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకం ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేష్ కుమార్, తహసీల్దారు శ్రీరాములు, నాయబ్ తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ కతలప్ప, పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్ష డు మిద్దె రాములు, వెంకటస్వామి, అమృత్ రెడ్డి, డీలర్లు వెంకటేష్ గౌడ్, రంగ రాజు, గోవిందు నాయక్, మహేష్, కాంగ్రెస్ నాయకులు గు గనమోని తిరుపతయ్య, రాగి మధుసూదన్ రెడ్డి, బంగారి పర్వతాలు, ముక్తార్ తదితరులు ఉన్నారు.

## దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ

### - రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి



**చారకొండ: మేజర్ న్యూస్ :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చారకొండ, జూపల్లి లోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని అధికారులు, నాయకులతో కలిసి కేవీఎన్ రెడ్డి ప్రారంభించి బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆహారభద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, తహసిల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ రాఘవేందర్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, మార్కెట్ కమిటీ సభ్యుడు ముస్తఫా ముజ్జుబాయి, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంటులు పానుగంటి అంజయ్య, నాగేంద్ర, కాంగ్రెస్ మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సహదేవ్, రేషన్ డీలర్లు, పందుల పండు గౌడ్, గోరేటి ఎల్లయ్యా , కందికంటి కిరణ్ గౌడ్,జల్ల రాము గౌడ్, నాయకులు గుండె శివ గౌడ్,జేసీబీ వెంకటయ్య గౌడ్,గోరటి శివ , నర్సింహారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లాలో గంజాయి, కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్ విడుదల



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరఫున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం రోజు వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన "గంజాయి %డ% కల్తీ కల్లు నిర్మూలన" పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ, మాట్లాడుతూ, "యువత మరియు ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడినట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడును. మత్తుమందుల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ, బుచ్చయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జగన్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, మరియుపోలీసు,తదితరులు పాల్గొన్నారు.

## భూస్వాములు దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసిన దొడ్డి కొమురయ్య... జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి... కలెక్టరేట్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసముందని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను కలెక్టరేట్ లో నిర్వహించారు. అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్యాయాన్ని ఎదురించేందుకు దొడ్డి కొమురయ్య పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని సరోజ, తహసిల్దార్ మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూ శక్తిని ప్రదర్శిద్దాం : బజరంగ్ దళ్

**- పగుడాకుల బాలస్వామి ప్రచార ప్రసార ప్రముఖ్ విశ్వహిందూ పరిషత్**






**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులందరూ సంఘటితం కావాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, పిలుపునిచ్చారు. పేద , ధనిక తారతమ్యాలకు తావు లేకుండా ప్రతి హిందువు ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను విభజించి పాలించేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయాలకు తావు లేకుండా హిందువులంతా ఏకమైతేనే మనుగడ సాధ్యమని.. లేదంటే రాబోవు రోజుల్లో తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బజరంగ్దళ్ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఏప్రిల్ 12వ తేదీన నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర (హనుమాన్ జయంతి) గోడపత్రికలను నాయకులు ఆవిష్కరించారు. గౌలిగూడ హనుమాన్ మందిర్ నుంచి తాడ్బండ్ హనుమాన్ మందిర్ వరకు ప్రతి సంవత్సరం నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర ఈసారి కూడా రెట్టింపు స్థాయిలో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా హిందూ శక్తి ప్రదర్శన కోసం ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విడిపోతే పడిపోతామని "బటేగాతో కటేగా" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని చెప్పారు. " ఏక్ హై తో సేఫ్ హై" సంఘటితంగా ఉంటేనే ఏదైనా సాధించగలం అనే నినాదాన్ని అనుసరించాలన్నారు. వక్ఫ్ పేరుతో దేశంలో అల్లర్లు సృష్టించేందుకు కొంతమంది పనిగట్టుకొని ప్రయత్నం చేస్తున్నారని.. అటువంటి సంఘవిద్రోహ శక్తుల విషయంలో హిందూ సమాజం జాగ్రత్తగా ఉండాలని నాయకులు చెప్పారు. తమది కానీ ఆస్తిని తాము సొంతం చేసుకునేందుకు అడ్డదారిలో తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డును నిషేధించాలన్నారు. విద్యార్థులు, మేధావులు, జర్నలిస్టులు, సమాజంలో ఉన్నటువంటి ప్రముఖులందరూ వక్ఫ్ విషయంలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈరోజు పార్లమెంటు భవనంతో సహా, వేల సంవత్సరాల క్రితం నాటి ద్వాపర శ్రీకృష్ణ మందిరం కూడా తమదే అంటూ వక్ఫ్ బోర్డ్ ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తుందనే విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. మనకెందుకులే అంటూ చూస్తూ ఊరుకుంటే రేపు మనం ఉండే ఇల్లు కూడా వక్ఫ్ ఆస్తి అని, ఇది ఖాళీ చేయండి అంటూ నోటీసులు ఇస్తారని చెప్పారు. రాజకీయ స్వార్థానికి సాక్ష్యంగా నిలిచిన వక్ఫ్ బోర్డు పరిమితులు విస్తృతంగా పెంచారు. చట్టబిరుద్ధంగా రాజ్యాంగ విరుద్ధంగా, అనేకమైన హక్కులను కల్పిస్తూ 2013లో అప్పటి ప్రభుత్వం దేశానికి తీరని ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. కాబట్టి హిందూ సమాజమంతా సంఘటితమై ఆలోచిస్తేనే క్షేమంగా ఉంటామని, లేదంటే తీవ్ర ఇబ్బందులు తప్పవని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు భాగ్యనగర్ కేంద్రంగా ప్రారంభమైన వీర హనుమాన్ విజయ యాత్ర లు రాష్ట్రంలోని ప్రతి జిల్లా.. ప్రతి మండలం.. పల్లె.. తండాల వరకు వ్యాపించిందని ఆనందం వ్యక్తం చేశారు. హిందువులందరికీ బజరంగ్ అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే కాషాయ జెండాలతో శ్రీరామ నామ జపంతో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు నాయకులు చెప్పారు. ప్రతి హిందువు తనకు తాను సొంతంగా ఆలోచించి వాస్తవాలను తెలుసుకోవాలని.. సంఘటితమైతేనే సంక్షేమం గా ఉంటామని విషయం గ్రహించాలన్నారు. కులాలకు అతీతంగా అందరం జాగృతమైతేనే హిందువుల మనుగడ సాధ్యమవుతుందని చెప్పారు.

# లైంగిక దాడులపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి

**- మన పిల్లలను రక్షించుకోవడం మన బాధ్యత**

**- పాఠశాలలు, కళాశాలలో నిత్యం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**- బరోసా సెంటర్ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**




**గద్వాల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో వేదింపులు, హత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు సత్వరమే అందించాలని అలాగే వేదింపులకు గురైన బాదితులు ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు భరోసా లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రములో సేవలు అందిస్తున్న బరోసా సెంటర్ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయం లోని సమావేశ హల్ నందు పోలీస్ అధికారులతో, బరోసా సెంటర్, అనుబంధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో, ఎన్జీవోస్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు రక్షణగా పిల్లల పై జరిగే లైంగిక దాడుల నివారణ, నిరాదారణకు, దాడులకు గురైన మహిళలకు, బాలలకు అండగా ఉండడమే లక్ష్యంగా జిల్లాలో బరోసా సెంటర్ సేవలు అందించాలని, లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలు, బాలలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేటట్లు ప్రజలకు సంబంధిత శాఖల వారు అవగాహన కల్పించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలోప్మెంట్,హత్యాచారం, బాలలపై లైంగిక వేదింపులు, దాడులు లాంటి కేసులు నమోదు అయినప్పుడు బాధితులను బరోసా సెంటర్ కు వెంటనే పంపించి స్టేట్మెంట్ రికార్డ్ చెయ్యాలని, ప్రతి కేసుకు, ఫిర్యాదుకు బరోసా ఆన్లైన్ నంబర్ ఇవ్వాలని అన్నారు. అక్కడ మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట బాధితులకు కల్పించడంతో పాటు కేసు ముగిసే వరకు సపోర్ట్ పర్సన్, లీగల్ అడ్వైసర్ అందుబాటులో ఉంటూ బాధితులకు బరోసా సెంటర్ అండగా ఉండాలనీ ఎస్పీ అన్నారు.బాధితులకు నేషనల్ మినరల్ ఫండ్ ద్వారా చదువు, వైద్యం ఇతర అవసరాలను సైతం తీర్చడం జరుగుతోందనీ. స్థానిక హాస్పటల్ సహాయంతో ఇన్ పేషెంట్ విభాగం ను ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.బరోసా లైన్ డిపార్ట్మెంట్స్, ఎన్జీవోస్ లు సమన్వయంతో పని చేస్తూ బాధితులకు సెల్టర్ సైతం ఇవ్వడం జరుగుతోందనీ అన్నారు. బరోసా సెంటర్ కు జిల్లా స్థాయిలో అన్ని విభాగాల వారు అనుబంధంగా ఉంటూ సపోర్ట్ అందించాలని అన్నారు. ఎలోప్ మెంట్ కేసులు జరుగకుండా, వాటి వల్ల జరిగే నష్టాల పై ముందుగానే ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాలలు , కళాశాల లో కూడా అన్ని శాఖల వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ నిర్వహణలో పోలీస్ మరియు లైన్ డిపార్ట్మెంట్స్ శాఖల రోల్ ను తెలియజేశారు. భరోసా సెంటర్ కు సంబంధించి పొక్సో యాక్ట్ చట్టం లో కేసు నమోదు అయినప్పుడు బరోసా సెంటర్ లో బాధితుల స్టేట్మెంట్ రికార్డ్ చేయడంతో పాటు ఎస్ఓపిను అనుసరించి పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేసే క్రమంలో టెక్నికల్, ఇతర ఏవిడెన్స్ లను కలెక్ట్ చేసి పకడ్బందీ గా చార్జిషీట్ వేయడం ద్వారా నిందితులకు శిక్షా పడేందుకు అవకాశము ఉంటుందనీ అన్నారు. జిల్లా లో మహిళలు, బాలికలు మరియు బాలల పై లైంగిక దాడులు అరికట్టేందుకు మనమందరం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొంటూ బాధ్యతగా పని చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిఎస్పి.వై.మొగులయ్య, ఆలంపూర్, గద్వాల్ , శాంతి నగర్ సిఐ లు రవి బాబు, టంగుటూరి శ్రీను, టాటా బాబు, ఏపీపీ రేచల్ సంజన , డిడబ్ల్యుఓ సునంద, సిడబ్ల్యుసి ఛైర్ పర్సన్ సహా దేవుడు, భరోసా ఇంచార్జి ఎస్సై స్వాతి, సిడబ్ల్యుసి మెంబర్ శైలజ, డీసీపీవో నరసింహ, ఎల్పిపిఓ శివయ్య, ఆర్ఎంఓ వృశాలి, ఎన్జీవోస్ సాయి కుమార్, గిరిబాబు, సఖి సెంటరు ఇంచార్జి శోభ , భరోసా కో ఆర్డినేటర్ శివాని, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ప్రొబేషనరీ ఎస్సై లు పాల్గొన్నారు.

## చెదురు బావి తండాలో విషాదచ్ఛాయిలు. విద్యుత్ షాక్ గురై ఇద్దరు రైతులు మృతి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం చెదురుపై తండాలో బుధవారం సాయంత్రం వ్యవసాయ పొలంలో సాగునీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు కాట్రావత్ లుక్యా, మూడవ కుమార్, విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం వెలుగు చూసింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పొలంలో ఉన్న బావిలో బోరు పని చేయకపోవడంతో విద్యుత్ వైరును మరమ్మతు చేస్తుండగా బావిలోకి దిగిన ఇద్దరు రైతులకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెంది అక్కడే కుప్పకూలారు. విషయం తెలియని కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన కనిపించకపోవడంతో బావిలోకి దిగి చూడగా రెండు శవాలు లభ్యం అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఐనల్ మాజీ సర్పంచ్ హాతిరాం నాయక్ బిజెపి నేత మంగ్య నాయక్, రాములు నాయక్, హనుమంతు నాయక్, నాగ, లోక్య నాయక్,టిఆర్ఎస్ నేతలు మనోహర్, అమినోద్దీన్, వంశీ తదితరులు గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై రమేష్ తెలిపారు.

## పిడుగుపాటు గురై ఇద్దరు మహిళలు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు, మరికొంతమందికి గాయాలు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలింపు





**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల పరిధిలోని కో డో నీ పల్లి గ్రామానికి చెందిన ఇద్దరూ మహిళలు గురువారం నాడు వ్యవసాయ పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగు పాటుకు గురై మృతి చెందారు, గ్రామస్తులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కోడోని పల్లి గ్రామానికి చెందిన గాజుల వీరమ్మ, సుంకరి సైదమ్మ, సుంకరి లక్ష్మమ్మ మరి కొంతమంది గ్రామ సమీపంలో వేరుశెనగ శనగ పంటను తీయడానికి వెళ్లి పనులు చేయడానికి వెళ్ళగా పనులు చేస్తున్న క్రమంలో కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి గాజుల వీరమ్మ 55, సుంకరి సైదమ్మ 35, అక్కడికక్కడే మృతిచెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలు అయినాయి చికిత్స నిమిత్తం పదర ప్రాథమిక ఆరోగ్యానికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అనంతరం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, గాజుల వీరమ్మకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు, సుంకర లక్ష్మమ్మకు భర్త ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వ్యవసాయ పనుల కోసం వెళ్లగా పిడుగు పాటకు గురై ఇద్దరు మహిళలు మృతి చెందడంతో కోడోని పల్లి గ్రామంలో విషాద ఛాయలు అల్ముకున్నాయి, పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ అరెస్టులు. బాల్ రాజ్ .

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూవేలం వ్యతిరేకిస్తూ,చలో హెచ్ సియు కార్యక్రమంలో బాల్ రాజ్,ప్రశాంత్,పవన్ ఏబీవీపీ మండల నాయకులకు పోలీసులు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు జైలు శిక్ష



**వంగూరు మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు. వివరాల ప్రకారం శ్రీశైలం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వంగూరు గ్రామానికి చెందిన భాషమౌని కిరణ్ కుమార్ (28 )చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నాయిని రామస్వామి (40) అమ్రాబాద్ మండలం బి కే లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన చింతల ఆంజనేయులు (30 )మధ్య సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడినారు. వారిపై కేసు నమోదు చేసి కల్వకుర్తి మెజిస్ట్రేట్ ముందు గురువారం హాజరు పరచగా జడ్జి ముగ్గురు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు. ఇకపై ఎవరైనా మధ్య సేవించి వాహనాలు నడిపిన చో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం నెలివిడి గ్రామ పరిధిలోని లక్ష్మీపురం లో మాజీ మార్కెట్ డైరెక్టర్ బలరాం యాదవ్ తండ్రి పది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్ రెడ్డి గురువారం లక్ష్మీపురం లో దశధిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భేరి వెంకటేష్ నూతన గృహంను సందర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య, మండల అధ్యక్షుడు యాదగిరి, తిరుపతయ్య, బాలకృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, గాడిల ప్రశాంత్, చాంద్ పాషా, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నెల్విడి బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ బృందం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మహేష్ అనే విద్యార్థి మార్చి 19వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లి మార్చి 28న ఆస్పత్రిలో మృతి చెందాడు నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ కుటుంబానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు పి మురళీకృష్ణ దుప్పల్లి గ్రామంలో గల విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి రూ14000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ బృందం కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య రాజశేఖర్ శ్రీనివాస్ సిఆర్పి విజయ్ సింహ, గ్రామ కార్యదర్శి లాల్ కోట రాజు గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ విద్యార్థి హౌస్ అరెస్ట్



**కృష్ణ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం వేలానికి నిరసనగా ఓయూ అఖిల పక్ష విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం చలో సెక్రటేరియట్ లో భాగంగా మండలంలోని కున్సి గ్రామానికి చెందిన ఓయూ విద్యార్థి నేత భీమ్ ను గురువారం పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రిలో పదుల సంఖ్యలో బుల్డోజర్లతో హెచ్ సీయు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణకు తెరలేపిందన్నారు. ఎంతో వన సంపదతో పాటు అనేక జీవరాశులకు నిలయమైన హైచ్ సీయు భూములను అమ్మడం సరికాదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ భుములను విక్రయంచే బదులు మరింత పచ్చదనాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ సీయు భూముల వేలాన్ని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే వెన్నక్కి తీసుకోవాలని, లేని పక్షంలో హెచ్ సీయు భూముల పరిరక్షణకై అనేక ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు చేపడతామని ఈ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఉద్యమాలు ,ఆందోళన కార్యక్రమాలను నిషేధిస్తూ జారి చేసిన అప్రజాస్వామిక సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎస్పీని కలిసిన పెబ్బేరు నూతన ఎస్సై జి యుగంధర్ రెడ్డి



**వనపర్తి క్రైమ్ మేజర్న్యూస్:** గురువారం పెబ్బేరు ఎస్సై గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పెబ్బేరు ఎస్సై గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జి,యుగంధర్ రెడ్డి వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ పెబ్బేరుకు బదిలీపై వచ్చారు. పెబ్బేరు ఎస్సైగా పనిచేసిన హరిప్రసాద్ రెడ్డి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు.

## పోమాలలో చలివేంద్రం ప్రారంభం




నవాబుపేట్ మేజర్ న్యూస్ : వేసవికాలంలో ప్రజల,బాటసారుల దాహార్తిని తీర్చడానికి మండల పరిధిలోని పోమాల గ్రామంలోని ఆటో స్టాండ్ చౌరస్తాలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్,బిజెపి నాయకులు రామకృష్ణ,గ్రామపంచాయతీ సిబ్బంది నరసింహులు,రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత మిషన్లో పడి బాలుడు మృతి





**మల్దకల్ మెజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని నీలిపల్లి గ్రామంలో గురువారం హరిజన్ రాజు కుమారుడు నందకిషోర్ ప్రమాదవశాత్తు మొక్కజొన్న కోత మిషన్ లో పడి 6 సంవత్సరాల బాలుడు జీవన మృతి చెందారు. అనంతరం జీవన్ ఆడుకుంటూ మొక్కజొన్న పొలంలోకి వెళ్లిన బాలుడిని పంట కోసే సమయంలో మిషన్ లాగేసింది. దీంతో బాలుడి దేహం నుజ్జు నుజ్జయి బాలుడు మృతి చెందారని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సంఘటనపై మల్దకల్ ఎస్సై హార్వస్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 ఏప్రిల్ 2025

## ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలి

### ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కరించేలా చూడాలని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డికి తెలంగాణ ఆల్ మేవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ గురువారం వినతిపత్రం అందజేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రోడ్డు భవన ముల అతిథి గృహంలో ఆ సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ప్రభుత్వం ఉద్యోగస్తుల రికార్డ్ స్థాయి లో 5 కరువు భత్యాలు పెండింగ్ లో ఉంచినదని, పీ ఆర్ సీ ఉసే ఎత్తడం లేదని, పెండింగ్ బిల్లులు విడుదల చేయడం లేదని, రాష్ట్ర స్థాయి లో ఉద్యమ కార్య చరణ చెప్పట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ మే వా వనపర్తి జిల్లా ప్రధాన కార్య దర్శి అబ్దుల్ జమీర్,సలహా దారుడు యూసఫ్ బిన్ నాసర్ బషీర్ ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వీర భద్రేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బి జే పి నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి లోని శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు నాయకులు నాగురావ్ నామాజీ,మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యాయాదవ్ బీజేపీ మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్ పాల్గొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు.ఏటా తెలుగు కొత్త సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ఈ యొక్క బ్రహ్మోత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయి.కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్ స్వామి వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు.ఇట్టి కార్యక్రమంలో బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు మోనెష్ బీజేపీ గ్రామ కమిటీ సభ్యులు లాలప్ప, రాజ్ కుమార్ ,నారాయణ ,వెంకటప్ప ,పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ కథల్ హుస్సేన్ దర్గా ను సందర్శించిన భక్తులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గట్రెడ్డి పల్లి గ్రామానికి చెందిన యాదవ సోదరులు నారాయణపేట పట్టణం నుండి సుమారుగా 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కథల్ సౌ గా పిలువబడే హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ కథల్ హుస్సేని దర్గా ను సందర్శించి,మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఇక్కడ చాలా పవిత్రమైన ప్రదేశం అని ,మరియు 550 సంవత్సరాల నుండి ఈ యొక్క దర్గా లో పూజలు జరుగుతున్నాయి అని దర్గా మత గురువు సయ్యద్ అఫీజుల్లా హుస్సేన్ తెలిపారు.అదేవిధంగా హిందువులు,ముస్లిములు భాయి భాయి అనే స్నేహ భావం తో మెలగాలని కొనియాడారు.ఎవరైనా తమ కోర్కెలు మనసులో మొక్కుకుంటే తప్పకుండా నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఇట్టి కార్యక్రమంలో గొల్ల హన్మంతు,గొల్ల బుగ్గప్ప,చాకల్ వాని పల్లి మాజీ ఉపసర్పంచ్ గజ్జి వెంకటప్ప యాదవ్,వెంకటేష్ యాదవ్ ,మల్లేష్ ,గజానంద్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్షన్లతో వస్తున్న జీపీవోలకు.. సర్వీసుపరమైన అభద్రత వద్దు

- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు భారీ ఎత్తున పదోన్నతులు
- 10,954 మంది జీపీవోల నియామకంతో రెవెన్యూ సేవలు చేరువైతాయి
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖ లోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురి కావాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరిగింది. సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవో కు పదోన్నతులు ఉంటాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్రంలో రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, రెవెన్యూ ఉద్యోగులకు భారీ ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. దీంతో క్రమంగా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం కావడంతో పాటు రైతులకు గ్రామ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం ఆవుతాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సాదించుకున్నామన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించి రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**క్షేత్రస్థాయికి రెవెన్యూ సేవలు..** వాస్తవానికి గతంలో తెలంగాణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థ గ్రామ సచివాలయ కేంద్రంగా ఉండేదని, భూ రికార్డులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఉండేవన్నారు. రైతులకు ఏ భూ సమస్య వచ్చినా గ్రామ స్థాయిలోనే పరిష్కారం అయ్యేదని, కానీ ఎన్టీఆర్ ప్రభుత్వంలో రెవెన్యూ పరిపాలన సంస్కరణలతో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను మండల కేంద్రాలకు మార్చారన్నారు. తదనంతరం రాజశేఖర్ రెడ్డి మళ్లీ గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించారన్నారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన భూ సంస్కరణలతో ఏకంగా భూ సమస్యల పరిష్కార వేదిక జిల్లా కేంద్రానికి చేరడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. అయితే తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మళ్లీ గ్రామీణ స్థాయి రెవెన్యూ వ్యవస్థ క్రమంగా బలోపేతం అవుతుందని లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు...** దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం–2025తో పునరుద్ధరణ జరిగిందన్నారు. అలాగే ఆప్షన్ల పద్ధతిలో జీపీవో నియామకం చేయడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలన్నారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. అలాగే 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, నారాయణ పేట్ అడిషనల్ కలెక్టర్ బెంజ్ శాలం, ఆర్డీవో ఈ. నవీన్, డిప్యూటీ కలెక్టర్ అరుణా రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిధిలోని తహసీల్దార్లు, టీజీటీఏ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గాస్సీరామ్, ఇబ్రహీం, రమేష్ రెడ్డి, జిలానీ, వీరభద్రప్ప, నరేందర్, శ్రీకాంత్, కృష్ణయ్య, నగర్ కర్నూల్ తబితా, వెంకటేష్, టీజీఆర్ఎస్ఏ నాయకులు శ్రీనివాస్, దేవేందర్, చైతన్య, శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మీకాంత్, ప్రశాంత్, రమేష్, రాములు, కరుణాకర్, కిరణ్ కుమార్, బాలరాజు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## సీతారాములకళ్యాణ ఏర్పాట్లని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 6న శ్రీరామనవమి ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని రాంలీల మైదానంలో జరిగే సీతరాముల కల్యాణ మహోత్సవం ఏర్పాట్లని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కట్టా సురేష్ గుప్తా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, మార్కెట్ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోలపల్లి నారాయణ, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కల్లూరి గోవర్ధన్, మల్లేపల్లి రవీందర్, బ్యాగరి సురేష్, నర్సింహ, దాసరి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వీధి నాటక ప్రదర్శనలను సందర్శించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో వీరబ్రహ్మం గారి నాటకం ప్రదర్శనకు హాజరై ,ముదిరాజ్ సంఘం పెద్దలు సంఘం అధ్యక్షులు కావలి మొగులప్ప, వెంకట్ రాములు, మైపాల్, బాలరాజ్, గూద బసప్ప తదితరులు హాజరయ్యారు. వీరికి నాటక నిర్వాహకులు సన్మానం చేయడం జరిగినది. తద్వారా వి వెంకటేష్ ముదిరాజ్ ఓం సాయి ఎలక్ట్రికల్ ముంబై ఈ యొక్క నాటకానికి పదకొండు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావలి మొగులప్ప 5వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగినది.

## చలో హెచ్‌సియు అడ్డుకున్న పోలీసులు"



**నాగర్‌కర్నూల్ (ఉప్పునుంతల)'మేజర్‌న్యూస్:** హెచ్‌సియు భూముల వేలాన్ని ఆపాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఎం మరియు ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు తమ అధీనంలోకి తీసుకొని ఉప్పునుంతల ఎస్ఐ వెంకటరెడ్డి అరెస్టు చేయడం జరిగింది అరెస్టు అయిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఎండి సయ్యద్ ఉన్నారు.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్...

**వనపర్తి క్రైమ్ మెజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఏప్రిల్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## ప్రజా పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం : మండల ప్రజా ప్రతినిధులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది అని మండల సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని షాప్ నంబరు 1 సురేష్ బాబు చౌక ధర దుకాణంలో తహసిల్దార్ షాహిద బేగం, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి వారి చేతుల మీదుగా సన్న రకం బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం, కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో, తిరిగి మిల్లులోకి చేరి రిసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్, ఆర్ ఐ మధు,మాజీ సర్పంచ్ యాకోబు, మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, మాజీ ఎంపిటిసిలు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మన్న, మాజీ మార్కెట్ చైర్మన్ సవరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, ప్రభాకర్, నారాయణ, తిమ్మరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన సెక్యూరిటీ రాములు నాయక్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సెక్యూరిటీ గా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన రాములు నాయక్ కుటుంబానికి జనరల్ ఆసుపత్రి వైద్య సిబ్బంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా పదివేల నగదును రాముల నాయక్ సతీమణి పారిశుద్ధ్య కార్మికురాలు సుశీల కు అందజేశారు. ఔట్సోర్సింగ్ బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు చెన్నయ్య, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు రాఘవేంద్ర శెట్టి,యూనియన్ నాయకులు దేవానంద్, రంగయ్య,యాదయ్య,నైసన్,అంజిలయ్య పాల్గొన్నారు.

## పేదలజీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ

### - ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో నీ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గురువారం ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా పేదల సందడి. పేదలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపస్ జంగయ్య సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ల పెల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు కిరణ్ రాజు ఎల్ల స్వామి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, %=ఞూ% మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వెయ్యి రూపాయలు కట్టని ప్లాట్ ఓనర్లకు కూడా అవకాశం కల్పించాలి

### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దాదాపు 75 శాతం ప్లాట్ యజమానులు ఎల్ ఆర్ ఎస్ కట్టని కారణంగా ఎల్ఆర్ఎస్ గడువును ఈ నెల30 వరకు పెంచినందుకు ప్రభుత్వానికి రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది ధన్యవాదాలు తెలియజేశారు. కానీ ఈ జీవో ద్వారా 1000 రూపాయలు కట్టని ప్లాటు ఓనర్లకు అవకాశం లేని కారణంగా చాలామంది చేసుకోవడానికి ఎదురుచూస్తున్నారు అని అన్నారు. అంతేకాకుండా కచ్చా లేవట్ల లో మిగిలి ఉన్న ప్లాట్లను అమ్ముకోవడానికి 10000 రూపాయలు కట్టిన వారికి కట్టని వారికి కూడా రెగ్యులర్ చేసి ప్లాట్లు అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకు ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా ప్లాట్ ఓనర్లకు కూడా అనుకూలంగా ఉంటుందని కులం చెడిన వ్రతము దక్కాలే అనే సామెతను గుర్తు చేస్తూ ఆ మాదిరిగా ఎల్ ఆర్ ఎస్ ను పూర్తిగా ఎత్తివేయాలన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాట్ ఓనర్ల పై భారాన్ని మోపిన కారణంగా, పూర్తిగా వెయ్యి రూపాయలు కట్టని వారికి కచ్చ లేఆవుట్లలో అమ్మని వారికి కూడా అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత : మరికల్ ఎస్సై రాము



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి సమయం లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎలిగండ్ల గ్రామ శివారులో మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా మొదటి టాక్టర్ టీఎస్ 06 4797 డ్రైవర్ బార్ల రాములు గౌడ్ %ం/శీ% కిష్టన్న గౌడ్, ఎలిగండ్ల గ్రామం. రెండవ ట్రాక్టర్ ఏపీ 22%ఖ% 8362 ట్రాక్టర్ డ్రైవర్ వడ్డే గురు %ం/శీ% వడ్డే నారాయణ, ఎలిగండ్ల గ్రామం. చెందిన వీరు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున చట్ట ప్రకారం రాములు గౌడ్, గురు లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు.మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రాము తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ సి సి కుంటలో సన్న బియ్యం పంపిణీ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంలో శుక్రవారం ఏఐసీసీ పిలుపుమేరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించడం జరుగుతుందని చిన్నచితకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ఆయా గ్రామల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు.

## సిపిఎస్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

### - ప్రభుత్వ పెన్షనర్ల నిరసన ధర్నాలో

### - తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాందాస్




**పాలమూరు మేజర్‌న్యూస్:** సిసిఎస్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రాందాస్ డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్, టెలికం కార్యాలయాల ముందు పెన్షనర్లు చేపట్టిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెన్షన్ దయా దాక్షిణ్యాల బిక్ష కాదని, పెన్షనర్ల హక్కు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల రూల్స్ సవరిస్తూ ఆర్థిక బిల్లుకు జతపరచి కుట్రపూరితంగా ఆమోదింప చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం వల్ల సి.పి.ఎస్ అమలు తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనం దెబ్బతీసే బిల్లును వెంటనే ఉపసంహరించుకోకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కొత్త పిఆర్సి అమలు తర్వాత ఎవరైతే రిటైర్డ్ అవుతారో వారికి మాత్రమే పెన్షన్ రివిజన్ ఉంటుందని,పిఆర్సికి ముందు పెన్షన్ రివిజన్ ఉండదని బిల్లులో పేర్కొనడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు నష్టం జరిగే విధానాల పట్ల పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. టెలికాం, పోస్టల్ డిపార్ట్మెంట్ లతోపాటు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్ ,కే రాజరత్నం, శ్రీకృష్ణయ్య ,జి రంగయ్య ,అనిల్ కుమార్, ఏలక్ష్మయ్య, రాంరెడ్డి, షరీఫ్,బి.నరసింహ,జి. రాములు పాల్గొన్నారు.

## పేదలజీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ

### - ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మండలం లోని గగ్గలపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణ రావు తో కలిసి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గురువారం ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా పేదల సందడి.పేదలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, %=ఙా% మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నర్వ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రేషన్ కార్డు లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని 4 చౌకధర దుకాణంలో కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పార్వతమ్మ అనే రేషన్ కార్డుదారురాలికి 18 కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట లో మొదటగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని ఆమె తెలిపారు. అందరి ఆరోగ్యం కోసం ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. జిల్లాలోని నారాయణ పేట, మక్తల్, కొడంగల్ నియోజక వర్గాలలో ఈ నెల 2న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని చెప్పారు. ఇప్పుడు నర్వ మండలంలో ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో డైనమిక్ రిజిస్టర్ ఆధారంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. నర్వ మండలంలో మొత్తం 18 రేషన్ దుకాణాలకు గాను 101 క్వింటాళ్ల 40 కిలోల బియ్యం కోటా ప్రతినెల ఉంటుందని, ఇప్పటికే 12 రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరిగిందని, మిగతా 6 దుకాణాలకు శుక్రవారం వరకు బియ్యం సరఫరా చేస్తామని తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ ఐ కుర్మయ్య, ఎంపిఓ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రేషన్ దుకాణం డీలర్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ ఎస్‌టిపి పంప్ హౌస్ పనులు ప్రారంభం





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 10వార్డు లో సీతారామ స్వామి దేవాలయం ప్రాంతంలో గత ప్రభుత్వం హయాంలో పెండింగ్ లో ఉన్నఎస్ టిపి పంప్ హౌస్ పెండింగ్లో ఉన్న పనులను గురువారం ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పనులు ప్రారంభించారు. పనులు త్వరతిగతిన పూర్తి చేసి అందుబాటులో తేవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులుపాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ వల్ల వ్యక్తి మృతి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్** వనపర్తి మండలంలోని చిమన గుంటపల్లి గ్రామ శివారు లోని రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా రే కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబానికి కష్టజీవి శివయ్య 50 సంవత్సరాలు గురువారం నాడు రోజువారీ లాగే రామాలయము దేవాలయనికి కూలికి పోయాడు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో దేవాలయ ప్రాంగణంలో సుందరీకరణలో భాగంగాభూమి చదును చేసే సమయంలో శివయ్య ఇనుప నిచ్చెనను తీసి పక్కకు పెడుతుండగా అనుకోకుండా ఇనుప నిచ్చెన 11 కె.వికరెంట్ తీగలకు తగిలి విద్యుత్ ఘాతానికి గురైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇంతే కాకుండా గుడి ప్రాంగణంలో 11 కె.వి. విద్యుత్ వైర్లు చాలా కిందికి ఉన్నాయని ఇది కూడా ప్రమాదానికి కారణమని వారు తెలిపారు. షాక్ గురైన శివయ్యను అప్పటికప్పుడే కారులో వనపర్తికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శివయ్యకు భార్య తిరుపతమ్మ,45, రవికుమార్ 19 సంవత్సరాలు, కూతురు మహేశ్వరి ఉన్నారు. కుటుంబానికి విద్యుత్ శాఖ నుండి ఆర్థిక సహాయము చేయాలని గ్రామస్తులు కోరారు. శ్రీరామనవమి రెండు రోజులు ఉందనగా శివయ్య చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757